ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

# దేవదాయ ధర్మాదాయ శాఖ

## 2019 సంవత్సరములో మరియు మే మాసమందు

## ఆగమ (అర్చక) పరీక్షలు జరుపబడును.

### సమయ పట్టిక మరియు ఇతర వివరములు

### మొదటి రోజు : 18-5-2019

| | | |
|---|---|---|
| ప్రవేశ | ఉ.గం.9.30 నుండి మ.12.30 వరకు | సంస్కృతము |
| | మ.గం.2.00 నుండి సా.గం.5.00 వరకు | ఆహ్నికము |
| వర | ఉ.గం.9.30 నుండి మ.12.30 వరకు | సంస్కృతము |
| | మ.గం.2.00 నుండి సా.గం.5.00 వరకు | ఉత్సవము |
| ప్రవర | ఉ.గం.9.30 నుండి మ.12.30 వరకు | సంస్కృతము |
| | మ.గం.2.00 నుండి సా.గం.5.00 వరకు | ప్రతిష్ఠ |

### రెండవ రోజు : 19-5-2019

| | | |
|---|---|---|
| ప్రవేశ | ఉ.గం.9.30 నుండి మ.12.30 వరకు | నిత్యారాధన మరియు ప్రాయశ్చిత్తం |
| | మ.గం.2.00 నుండి సా.గం.5.00 వరకు | మౌఖికం (ఓరల్) మరియు ప్రాక్టికల్స్ |
| వర | ఉ.గం.9.30 నుండి మ.12.30 వరకు | ఉత్సవ ప్రాయశ్చిత్తం |
| | మ.గం.2.00 నుండి సా.గం.5.00 వరకు | మౌఖికం (ఓరల్) మరియు ప్రాక్టికల్స్ |
| ప్రవర | ఉ.గం.9.30 నుండి మ.12.30 వరకు | ప్రతిష్ఠా ప్రాయశ్చిత్తం |
| | మ.గం.2.00 నుండి సా.గం.5.00 వరకు | మౌఖికం (ఓరల్) మరియు ప్రాక్టికల్స్ |

- 40 సం॥లు వయస్సు నిండిన వారు వ్రాత పరీక్షల మినహాయింపునకు అర్హులు. వారు వారి పుట్టిన తేది ధృవపత్రమును దరఖాస్తునకు జతపరచవలెను.
- అభ్యర్థి తమ ఫోటోను దరఖాస్తుకు జతపరచవలెను.
- అభ్యర్థి షెడ్యూలు కులము లేక తెగకు చెందినచో వారు తమకు సంబంధించిన మండలాధికారి కార్యాలయము నుండి పొందిన ధృవపత్రము కాపీని దరఖాస్తునకు జతపరచవలెను.
- కంపార్టుమెంటల్ అభ్యర్థుల విషయములో సంస్కృతమును మొదటి భాగముగాను, ఆగమములు రెండవ భాగముగాను మరియు ఓరల్ మరియు ప్రాక్టికల్స్‌ను మూడవ భాగముగాను పరిగణించబడును.

## **పరీక్ష రుసుము (ఫీజు) వివరములు :**

ఏ భాగముకైనను ఫీజు **రూ॥50/-లు** (ఏబది రూపాయలు) మాత్రమే. మీ పరీక్ష రుసుమును **కంట్రోలర్, అర్చక పరీక్షలు, దేవదాయ ధర్మదాయ శాఖ, విజయవాడ** పేరిట ఏదైనా నేషనలైజ్డ్ బ్యాంకు నుండి **డి.డి.** తీసి పంపవలెను.

## **పరీక్షా కేంద్రములు :**

1. శ్రీకాకుళం, 2. విజయనగరం, 3. విశాఖపట్నం, 4. తూర్పుగోదావరి జిల్లా,
5. పశ్చిమ గోదావరి జిల్లా, 6. కృష్ణా జిల్లా, 7. గుంటూరు, 8. ప్రకాశం,
9. నెల్లూరు, 10. చిత్తూరు, 11. కడప, 12. అనంతపురం మరియు 13. కర్నూలు.

అభ్యర్థులు ఏదేని ఒక జిల్లాను పరీక్షా కేంద్రంగా ఎంపిక చేసుకొనవలెను. ఆ కేంద్రములను పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా మార్చు అధికారము కంట్రోలర్ వారికి గలదు.

అభ్యర్థులు తెలుగు, సంస్కృతము మరియు హిందీ భాషలలో మాత్రమే పరీక్షలు వ్రాయవలెను. దరఖాస్తు ఫారము ఇవ్వబడిన నమూనా ప్రకారం తేది.08-05-2019, సా.5.00 గం.లోపు **"సంచాలకులు, అర్చక ట్రైనింగ్ అకాడమి, సితా బిల్డింగ్, సీతానగరం, గుంటూరు జిల్లా"** చిరునామాకు పంపగలరు. తదుపరి వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు.

వర మరియు ప్రవర పరీక్ష వ్రాయగోరు అభ్యర్థులు ప్రవేశ మరియు వర పరీక్షలు యోగ్యతా పత్రముల కాపీని దరఖాస్తునకు జతపరచవలెను. కంపార్టమెంటల్ అభ్యర్థులు 2007 మరియు తదుపరి పరీక్షలకు హాజరయినవారు మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను.

ఒకసారి మీ దరఖాస్తులో నింపబడిన వివరములు ఎట్టి పరిస్థితులలోనూ మార్చబడవు మరియు మీ రుసుము వాపసు కానీ, ఇంకొక దరఖాస్తునకు బదిలీగానీ చేయబడదు. అన్ని పూర్తిగా నింపబడని లేక తప్పుల సవరణతోయున్న దరఖాస్తు పత్రములను పరిగణలోకి తీసుకొనబడవు. దరఖాస్తులో ఉన్న వివరములకు విరుద్ధముగా వేరే ఆగమము లేక పరీక్షలలో వ్రాసిన సమాధాన పత్రములు పరిగణనలోకి తీసుకొనబడవు. ఒకే అభ్యర్థి ఒకటి కంటె ఎక్కువ దరఖాస్తులను పంపినచో ఏ దరఖాస్తు పరిగణనలోకి తీసుకొనబడదు. ఇంతకుముందు 2018లో దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులు మరల దరఖాస్తు చేయనవసరం లేదు. అట్టి అర్హులైన వారి జాబితా వెబ్‌సైట్‌నందు పొందుపరచడమైనది.

జతపరచినవి : **దరఖాస్తు నమూనా**

కంట్రోలర్

అర్చక ఆగమ పరీక్షలు 2019